జనవరి - 2020

# దక్కన్ ల్యాండ్

సామాజిక రాజకీయ మాసపత్రిక

DECCAN LAND, HYDERABAD

89




- అంపశయ్య నవీన్‌కు 'కీర్తిశిఖర' పురస్కారం
- హైదరాబాద్ బుక్ ఫెయిర్-2019
- ప్రయోగాత్మక చిత్ర దర్శకుడు జి.అరవిందన్
- పర్యావరణం - తాత్విక దృక్పథాలు



ISSN 2581-3188




# దక్కన్ ల్యాండ్

సామాజిక, రాజకీయ మాసపత్రిక

సంపుటి: 8 సంచిక : 5 పేజీలు : 68

జనవరి - 2020



సంపాదకులు
**మణికొండ వేదకుమార్**
9848044713
editordeccan@gmail.com

సహాయ సంపాదకులు
**జగాష్ విలి**

స్పెషల్ కరస్పాండెంట్
**కట్టా ప్రభాకర్**
8106721111

సర్క్యులేషన్
**హెచ్. మోహన్‌లాల్**

వాణిజ్య ప్రకటనలు
**సయ్యద్ ఖైజర్ భాష**
9030626288

ఫోటోగ్రాఫర్
**టి.స్వామి**
8374995555

ముఖచిత్రం ఫొటో
**శివరామాచారి యర్రోజ్‌న్నెల**

చిత్రాలు
**కూరెళ్ళ శ్రీనివాస్**

layout & composing @
CHARITHA IMPRESSIONS

printed @ DECCAN PRESS
ఆజామాబాద్, హైదరాబాద్-500 020.

కార్యాలయ చిరునామా

Telangana Resource Centre

DECCAN LAND
"CHANDRAM" 3-6-712/2, St.No. 12,
Himayatnagar, Hyderabad - 500 029
TELANGANA
Mobile: 9030626288 Fax: 040-27635644
E-mail: desk.deccan@gmail.com
website : www.deccanland.com



**కృతజ్ఞతలు**

దక్కన్ ల్యాండ్ మాసపత్రిక సాహిత్యం విభాగంలో సలహాలు, సూచనలు అందించిన డా॥ ఎస్. రఘుకు మా కృతజ్ఞతలు.


# లోపలి పేజీల్లో...




| | | |
|---|---|---|
| చెర్విరాల భాగయ్య | డా॥ నోరి రాజేశ్వరరావ్ | 6 |
| వివిధ రాష్ట్రాలకు టీఎస్‌పీఎస్సీ ఆదర్శం (ఎడిటోరియల్) | ఎం. వేదకుమార్ | 7 |
| చరిత్రలో వెలుగు చూడని చీకటి కోణాలు | సంగిశెట్టి శ్రీనివాస్ | 9 |
| ఓయూలో రాతి పనిముట్లు, నాణేలు, శిలాజాల ప్రదర్శన | దక్కన్ న్యూస్ | 11 |
| అరబ్బీ మురబ్బా 'బార్కాస్' | పరవస్తు లోకేశ్వర్ | 13 |
| పర్యావరణం - శాస్త్రం - నైతికత - తాత్విక దృక్పథాలు | డా॥ ఆర్. సీతారామారావు | 15 |
| రాజేశ్వరపురం శాసనం | శ్రీరామోజు హరగోపాల్ | 19 |
| తెలంగాణ చరిత్రను నిర్భయంగా చెప్పిన ధీశాలి బి.ఎన్.శాస్త్రి | దక్కన్ న్యూస్ | 21 |
| తెలంగాణ రైతుకు వైభవం | సముద్రాల విజయ్ కుమార్ | 23 |
| రాజ్యతంత్రము వడిపిన రావెళ్ళ పదాలు | అంబటి వేకువ | 25 |
| విద్యార్థులకు ఉపాధ్యాయులే మార్గదర్శి | కట్టా ప్రభాకర్ | 27 |
| 10వ హైదరాబాద్ చిల్డ్రన్స్ థియేటర్ ఫెస్టివల్ | దక్కన్ న్యూస్ | 29 |
| 'కీర్తి-శిఖర' - 2019 పురస్కార ప్రదానం | రామకృష్ణ కాంపాటి | 31 |
| శిల్పి చెక్కిన సౌందర్యం | అనిల్ | 35 |
| జి. అరవిందన్ ప్రయోగాత్మక చిత్రాల దర్శకుడు | హెచ్. రమేష్‌బాబు | 37 |
| తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సాహిత్య ప్రియుడు | జగాష్ విలి | 41 |
| చిత్రలేఖ స్టూడియో మరో వినూత్న ముందడుగు | డా॥ గుఱ్ఱం సీతారాములు | 47 |
| బహుళ అస్తిత్వ స్వప్నం అఫ్సర్ కవిత్వం | సీతారాం | 50 |
| సాహిల్ ఎందుకు రావాలి?! | డా॥ పసునూరి రవీందర్ | 51 |
| కొత్త కోర్కెలు | బి.ఎస్.రాములు | 55 |
| అప్పుడప్పుడు-10 | బి.నరసింగరావు | 58 |
| బహుజనుల 'ముచ్చిపొయ్యి' | డా॥ వెల్దండి శ్రీధర్ | 61 |
| పుస్తక పరిచయం | దక్కన్ న్యూస్ | 65 |



'దక్కన్ ల్యాండ్'లో అచ్చవుతున్న రచనలలో వ్యక్తమవుతున్న అభిప్రాయాలన్నింటితో సంపాదకులకు ఏకీభావం ఉండాల్సిన అవసరం లేదు. 'దక్కన్ ల్యాండ్'ను ప్రజాస్వామిక అభిప్రాయ వేదికగా, ప్రజాపక్ష రాజకీయార్థిక, సామాజిక సాహిత్య విశ్లేషణావేదికగా తీర్చిదిద్దాలన్నదే మా సంకల్పం. అందుకు అనుగుణంగానే అన్ని రకాల అభిప్రాయాలకు, భిన్నాభిప్రాయాలకూ స్థానం కల్పించాలన్నది మా ఉద్దేశం. వివిధ రంగాల్లో నిపుణుల రచనలను అందించడం ద్వారా ఆయా అంశాలపై, సమస్యలపై, పరిష్కార మార్గాలపై పాఠకుల్లో అవగాహన పెంపొందించడమే 'దక్కన్ ల్యాండ్' లక్ష్యం.

# పర్యావరణం - శాస్త్రం - నైతికత - తాత్విక దృక్పథాలు

(గత సంచిక తరువాయి)

### పర్యావరణ సంక్షోభం - నైతికత

**21వ** శతాబ్ది ప్రారంభం నుండి మానవాళి మునుపెన్నడూ లేని విధంగా పర్యావరణ విషయంగా అనేక సమస్యలను, సవాళ్ళను ఎదుర్కొంటూ వస్తున్నది. మానవ చరిత్రలోనే ఇవి Unprecedented గా ఉన్నాయి. ఈ సవాళ్ళన్నీ మానవ కార్యకలాపాల ద్వారా ఉత్పతన్నమైనవే. భూమిపై జీవుల, జీవరాశులు పెద్దయెత్తున అంతరింపులకు గురవుతూ వస్తున్నవి. 65 మిలియన్ల సంవత్సరాల క్రిందట డైనాసార్ యుగం అంతరించిన తరువాత ఇంత పెద్దమొత్తంలో జీవజాతులు అంతరించిపోవటం మొదలైంది. కొన్ని అంచనాల ప్రకారం రోజుకి వందకు పైగా ప్రాణులు (Species) అంతరిస్తున్నాయి. ఇది రానున్న రెండు దశాబ్దాలలో రెండు, మూడింతలు అవుతాయనేది అంచనా. భూమిపై జీవాన్ని నిలబెడుతున్న సహజ వనరులు – గాలి, నీరు, నేల విపరీతంగా కాలుష్యానికి గురవుతూ ఉన్నాయి. కాలుష్యం, క్షీణతలు ప్రమాదకరమైన ఘంటికలను మోగిస్తున్నాయి. మానవ జనాభా 6 బిలియన్లు ఉండగా 2010 నాటికి అవి మరో బిలియన్ పెరగగలదని అంచనా వేశారు. ప్రస్తుతం 2013లో ఉన్న జనాభా ఏడు బిలియన్ల పై చిలుకు. జనాభా ఈ రకంగా పెరుగుతూ పోవడం వల్ల సహజ వనరులు తరిగిపోవడం, క్షీణించడం రెండు మూడింతలు పెరుగుతుందని అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. విషపదార్థాలు విపరీతంగా పెరిగి భవిష్యత్తు తరాలను మహమ్మారులకు గురిచేసే అవకాశాలను శాస్త్రవేత్తలు గుర్తించారు. ప్రపంచం అటవీ ప్రాంతాలు, అడవులు, వ్యవసాయ భూములు, పర్వతాలు, పచ్చిక బయళ్లు వృద్ధి చేయబడుతున్నాయి. ఓజోను పొర క్షీణించడంతో గ్రీన్‌హౌజ్ వాయువుల ప్రభావం పెరిగింది. మానవ కార్యకలాపాలు వాతావరణాన్ని కలుషితం చేస్తుంది. అసలు భూ వాతావరణానికే ముప్పు ఏర్పడింది.



మన సంస్కృతిలో ఉన్న ధోరణి ఏమంటే ఈ సమస్యలన్నీ కేవలం సైంటిఫిక్, సాంకేతికం లేదా రాజకీయ సమస్యలుగానే చూడటం అయితే ఇవి శాస్త్ర సమస్య, సాంకేతిక, రాజకీయ సమస్యలు మాత్రమే కావు. పర్యావరణ, ఇకోలాజికల్ వివాదాలు కొన్ని ప్రాథమిక మౌలిక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. మనం మానవులుగా వేటికి విలువను ఇస్తున్నాం. అసలు ఏ తరహా మనుషులం మనం. ఎటువంటి జీవితం జీవించాలి, ప్రకృతిలో మనిషి స్థానం ఏమిటి? అసలు ఏ తరహా ప్రపంచంలో మనుషులు వృద్ధి చెందాలి అనే వాదోపవాదాలు కూడా ఉన్నాయి. పర్యావరణ సమస్యలు ఎథిక్స్‌కు సంబంధించి, ఫిలాసఫీకి సంబంధించిన మౌలిక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి.

ఎన్విరాన్‌మెంట్, ఎకాలజీకి సంబంధించి ఆసక్తికరమైన పరిశోధనలు, తాత్విక సిద్ధాంతాలు రూపొందాయి. చాలామంది తాత్వికులు పర్యావరణ సవాళ్లను ఎదుర్కోవడానికి సంప్రదాయ సిద్ధాంతాలు, సూత్రాలు చాలవని గుర్తించారు. దీనికి ప్రతిస్పందనగా తాత్వికులు సంప్రదాయ భావనలను సూత్రాలను విస్తరించడం మొదలు పెట్టారు. దీనివల్ల అవి పర్యావరణ పరంగా ప్రాసంగికంగా ఉంటాయని భావించారు. చాలా మంది తాత్వికులు నైతిక విస్తరణవాదం తగినది కాదని భావించారు. తాత్విక ప్రతిస్పందనగా పర్యావరణ సమస్యలను,, వివాదాలను పరిష్కరించలేదని భావించారు. చాలామంది తాత్వికులు ethical theories సూత్రాలు ప్రపంచ దృక్పథంలో భాగంగా చూశారు. పర్యావరణ, ఎకలాజికల్ విధ్వంసానికి అవే కారణం అని తలచారు. వారి దృష్టిలో కావలసింది ఏమంటే radical philosophical approach, అవి meta physics, epistemological, political ethical మొదలైన వాటిని పునరాలోచిం చాలని యోచించారు. ఈ సందర్భంలో environmental philosophyగా గుర్తించారు. మనం రెండు విషయాలను గురించి పట్టించుకోవాలి. ఒకటి Bio centrism ఇది అన్ని ప్రాణులకు నైతికత ఉంటుంది. రెండోది ecocentrism సంప్రదాయ పర్యావరణ నైతిక ఆలోచన ధార నుండి కొంత ముందుకు జరిగి సమ్యగ్ దృక్పథాన్ని గూర్చి ఆలోచిస్తుంది.

1962లో రాచెల్ కార్సన్ 'సైలెంట్ స్ప్రింగ్' గ్రంథం అంతర్జాతీయంగా దృష్టిని ఆకర్షించింది. డిడిటి ఇతర రసాయన క్రిమిసంహారకాల తీవ్రప్రభావం తెలియవచ్చింది. విచక్షణలేని వీటి వాడకం ముఖ్యంగా మరణంలోకి, విషతుల్యతలోకి తీసుకువెళ్లి 'వసంతం గొంతును' నిశ్శబ్దంలోకి నెడుతుందని భావించింది. ఈ పుస్తకం రసాయన కాలుష్యం గురించి పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజల దృక్పథాలపై ప్రభావం చూపింది.

వ్యవసాయం మొదలైనప్పటి నుండి కీటకాలను నియంత్రించేందుకు రసాయన పదార్థాలు వాడినప్పటికీ రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన అనంతరం రసాయన కీటకనాశినులను కనుగొనడం, ఉత్పత్తిచేయడం వాడకం అనేవి విపరీతంగా పెరిగాయి. పెస్టిసైడ్ అంటేనే అవాంఛిత జీవరూపాన్ని సంహరించే పదార్థం అని అర్థం. Insecticideలు కీటకాలను, హెర్బిసైడ్‌లు మొక్కలను, ఫంగిసైడ్‌లు ఫంగిని లక్ష్యంగా చేసుకొని సంహరిస్తాయి. జనాభా